శాసనమండలి ఎన్నికల్లో వైసీపీ ఆగడాలను అడ్డుకుందాం

టీడీపీ బలపరిచే అభ్యర్థులను గెలిపించుకుందాం : బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శాసనమండలి ఎన్నికల్లో వైసీపీ ఆగడాలను అడ్డుకుని... తెలుగుదేశం పార్టీ బలపరిచే పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎల్ సీ రమణారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మితో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న శాసనమండలి ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడాలని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ కుట్రలు చేస్తోందన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎలా రౌడీయిజం చేశారో... అదే తరహాలో రౌడీయిజం చేసి శాసనమండలిలో వైసీపీ బలపరిచే అభ్యర్థులకు ఓట్లు వేసుకోవ డానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి తెరచాటు రాజకీయాలు చేస్తున్నారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. తమకు తాజాగా అందిన సమాచారం ప్రకారం పట్టభద్రులు, ఉపాధ్యా యులకు ఓటుకు రూ.5వేలు వంతున పంపిణీ చేయడానికి వైసీపీ ప్రయత్నిస్తోందన్నారు. ఇది చాలా దారుణ మన్నారు. అంగట్లో సరుకులు కొనుగోలు చేసుకునే విధంగా ఓట్లు కొనడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. శాసనమండలి ఎన్నికల కోసం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మొత్తం 12 బూతులు ఏర్పాటు చేశారని... ఈ బూతుల వద్ద తన అనుచరులను ఉంచి గొడవలు చేయించడానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రీకాళహస్తిలో రెండు, ఏర్పేడులో ఒకటి, రేణిగుంటలో ఒకటి వంతున అతి సమస్యాత్మక పోలింగ్ బూతులను తాము గుర్తించామని... ఇక్కడ పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ పోలింగ్ బూతులపై తాము ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ బూతుల వద్ద ముందు జాగ్రత్త చర్యగా తాము కూడా నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తామని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. గొడవలు సృష్టిస్తే ఓటర్లు రాకుండా అడ్డుకుని... ఏకపక్షంగా దొంగ ఓట్లు వేసుకోవచ్చనే ఉద్దేశ్యంతో బియ్యపు మధు ఇలా కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో 11,020మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారని... వీరందరూ బాగా ఆలోచించి ఏ అభ్యర్థి మంచి వారైతే వారికి ఓటు వేయాలని ఆయన కోరారు. వైసీపీకి ఓటు వేసిన వారు రెండవ ప్రాధాన్యత ఓటుగా టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, ఎల్ సీ రమణారెడ్డికి వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక 2019 ఎన్నికల సమయంలో ప్రతి యేటా జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని చెప్పి... మాట తప్పిన జగన్ విషయం పట్టభద్రులు గుర్తించాలన్నారు. గడచిన నాలుగేళ్లలో పట్టభద్రులు, ఉపాధ్యాయులకు జగన్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. జగన్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు స్వేచ్ఛగా మాట్లాడలేని దుస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ... శాసనమండలి ఎన్నికల్లో దొంగ ఓట్లతో తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి వైసీపీ నేతలు కుట్ర చేస్తున్నారన్నారు. ఇందుకు తిరుపతి నగరంలో బయట పడుతున్న దొంగ ఓటర్లే సాక్ష్యమన్నారు. తిరుపతిలో ఒకే వ్యక్తి పేరున 11ఓట్లు నమోదు చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. తిరుపతిలోనే మహిళ పేరున 18ఓట్లు నమోదు చేశారన్నారు. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లో తిరుపతిలో ఎలా దొంగ ఓట్లు వేశారో... ఈ శాసనమండలి ఎన్నికల్లో కూడా అలాగే చేయాలని వైసీపీ ప్రయత్నిస్తోందన్నారు. ఈ దొంగ ఓట్లు నమోదుపై తిరుపతి ఎన్నికల ఇన్ ఛార్జి రామానాయుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా... అకనాలెడ్జ్ మెంటు ఇవ్వకుండా చాలా సేపు వేధించారన్నారు. టీడీపీ నేతలు అందరూ పోలీస్ స్టేషన్ కు వెళ్లడానికి సిద్ధమవడంతో అపుడు అకనాలెడ్జ్ ఇచ్చారని ఆమె చెప్పారు. దొంగ ఓట్లపై తాము పోరాటం చేస్తామని పనబాక లక్ష్మి చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను జగన్ ప్రభుత్వం వేధించినట్లు ఏ ప్రభుత్వం వేధించలేదన్నారు. వేధింపులకు గురైన వారందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ఆమె కోరారు. శాసనమండలి ఎన్నికల్లో టీడీపీ బలపరిచే కంచర్ల శ్రీకాంత్, ఎల్ సీ రమణారెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పనబాక లక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు నియోజకవర్గ పరిశీలకులు ఏడుకొండలు, చెంచయ్య నాయుడు, దశరథాచారి, మిన్నల్ రవి, సుబ్బయ్య, షాకీర్ అల్లీ, ప్రతాప్ రెడ్డి, ప్రతాప్, కిట్టు, వినయ్, సన్నీ, రామకృష్ణ, కరీం, కృష్ణమనాయుడు, మణి, హేమంత్ ,బుజ్జి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

చెంగారావును పరామర్శించిన మస్తాన్ యాదవ్



విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి టౌన్ ,1వవార్డు మాజీ కౌన్సిలర్ కొత్తవరపు చెంగారావు కుమార్తె ఇటీవల కొత్తవరపు శ్రావణి అనారోగ్య కారణంగా మరణించిన విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ , ఈ రోజు ఉదయం వజ్జవారి పాలెంలో వారి స్వగృహానికి వెళ్లి కర్మ క్రియలకు హాజరై శ్రావణి వారిచిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

పాత వీరాపురంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - తిరుపతి : ఏర్పేడు మండలంలోని పాత వీరాపురం గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ను ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం గురువారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పాతగుంట గురువారెడ్డి, పాత వీరాపురం సర్పంచ్ పాతగుంట మంజుల ల నేతృతంలో డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో మరింత అభివృద్ధి సాధన కోసం గ్రాడ్యుయేట్ లు అందరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య, మాజీ ఎంపీటీసీ కోదండరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చెంబేటి మునిరత్నం రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, కొంగర దామోదర్ రెడ్డి , మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి, హరిదాసు, జమున, పాగాలి సర్పంచ్ గాది రాజేశ్వరి, వైసిపి నాయకులు నల్లపాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి, నల్ల పాలెం హేమాద్రి కందప్ప గారి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రపంచంలో అతిపెద్ద మహిళా సంస్థగా సాధికారత సాధించిన శ్రీజ

విశాలాంధ్ర - తిరుపతి : ఆర్థిక స్వేచ్ఛ, సాధికారిత యొక్క అసలైన స్ఫూర్తిని చాటుతూ ప్రపంచంలో అతిపెద్ద మహిళా నిర్మిత యాజమాన్య సంస్థగా శ్రీజ నిలిచిందని శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ జయతీర్థచారి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో ఘనంగా నిర్వహించామని, రాబోయే ఆర్థిక సంవత్సరంలో వేలాది మంది నూతన సభ్యులను చేర్చుకోనున్నట్లు వెల్లడించారు. ఆ సంస్థ చైర్పర్సన్ కె.శ్రీదేవి మాట్లాడుతూ తమ సభ్యుల సంఖ్యను రాబోయే ఏడాదికి 1.5 లక్షలకు చేర్చనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాంతంలో ప్రజలకు అత్యుత్తమ నాణ్యత కలిగిన పాలను అందించేందుకు తమ మహిళా సభ్యులు కట్టుబడి ఉన్నారన్నారు. గ్రామాల నుంచి కూడా స్టార్టప్లు అభివృద్ధి చేదమనేది మహిళా శక్తికి అసలైన నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడులో 11 జిల్లాలో విస్తరించి ఉందని, ప్రతి రోజు 5.5 లక్షల లీటరుల సేకరిస్తుందని. ఈ ఆర్థిక సంవత్సరంలో 900 కోట్ల రూపాయలు మార్కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నామన్నారు. అనంతరం అత్యుతన్నత ప్రదర్శన కనబరిచిన మహిళలను జిల్లాలతో పలు బలి మిల్ కూలింగ్ కేంద్రల వద్ద సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

20కిలోల గంజాయి స్వాధీనం: ఆరుగురి అరెస్ట్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: తిరుపతి జిల్లా పుత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ స్థాయిలో పట్టుబడ్డ ఇరవై ఒక్క కేజీల గంజాయి 6 మంది గంజాయి విక్రయిస్తున్న వారిని అరెస్టు చేసిన పుత్తూరు పోలీసులు పరారైన మరో ఇద్దరు వ్యక్తులను పట్టుకోనట్టు డిఎస్పి రామరాజు మీడియాతో తెలిపారు పుత్తూరు టౌన్ లో భారీగా పట్టుబడ్డ 21 కే.జి ల గంజాయి స్వర్ణ హౌసింగ్ కాలనీ సమీపంలో చెట్టు పొదల్లో గంజాయిని తరలిస్తున్న రహస్య సమాచారం మేరకు పుత్తూరు పోలీసులకు అందిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ పుత్తూరు తహశీల్దారు రోశయ్య కలిసి సోదాలు నిర్వహించడానికి వెళ్ళినప్పుడు అక్కడ ఎనిమిది మందిని గుర్తించారు అందులో ఇద్దరూ పరారైనారు మిగిలిన 6 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి పది ప్యాకెట్ల గంజాయి మొత్తం 21 కేజీలు స్వాధీన పరుచుకున్నారు వాటి విలువ సుమారు రూ.2,50.000 ఉంటుందని డిఎస్పి రామరాజు తెలిపారు పట్టుబడ్డ ముద్దాయిలు 1).కాసిం మస్తాన్, 2) తిరువల్లూరు సందీప్ కుమార్, 3) శరవణ,4) హరికృష్ణ పుత్తూరు పట్టణానికి చెందినవారు 5)అత్తికాయల విజయభాస్కర్.. నాగలాపురం,6) కన్నా యూకేష్ నెల్లూరు ప్రాంతాలకు చెందినవారు మోనిష్, బాలు ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు డిఎస్పి రామరాజు వెల్లడి.బైట్‌రామరాజుడిఎస్పిఇన్చార్జిపుత్తూరు సిఐ లక్ష్మీనారాయణ ఎస్ఐలు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

అంతు చిక్కని ఎస్సీవీనాయుడి మనోగతం

- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి దూరం

విశాలాంధ్ర-తొట్టంబేడు : శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడి మనోగతం అంతు చిక్కడం లేదు. అధికార పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారానికి ఏ కారణంగానో ఆయన దూరంగా ఉంటున్నారు. ఈ కారణంగా ఆయన అనుచర వర్గం కూడా శాసనమండలి ఎన్నికల్లో ఎక్కడా పాల్గొనడం లేదు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డికి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడికి మధ్య అంతరం పెరగడం వలనే ఎన్నికల ప్రచారానికి దూరమయ్యారనే ప్రచారం జరుగుతోంది. ఈ ప్రభావం అధికార పార్టీ అభ్యర్థులపై పడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఆధ్వర్యం లో బుధవారం జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో కూడా ఎస్సీవీ నాయుడు పాల్గొనక పోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణా మాలు ఎక్కడకు దారి తీస్తాయోనేనని పలువురు అంటున్నారు. శ్రీకాళహస్తి మాజీ శాసనస భ్యులు ఎస్సీవీ నాయుడు శాసనమండలి పదవిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆ హామీతోనే ఆయన 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. మొదటి విడతలోనే ఎస్సీవీనాయుడుకు శాసనమండలి పదవి వస్తుందని ఆయనతో పాటు ఆయన అనుచరవర్గం ఆశించారు. మొదటి విడతలో ఆయనకు మొండి చూపారు. అయినా ఆయన అసంతృప్తి చెందలేదు. రెండవ విడతలోనైనా వైసీపీ అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తు ందనే నమ్మకంతో ముందుకు వెళ్లారు. అయితే రెండవ విడతలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ఈయనకు మళ్లీ మొండి చెయ్యి చూపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వా హక కార్యదర్శిగా ఉన్న తిరుపతి రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంను అప్పటికపుడు ఆ పార్టీకి రాజీనామా చేయించి స్థానిక సంస్థల కోటాలో శాసనమండలి పదవి ఇచ్చారు. ఈ కారణంగా ఎస్సీవీ నాయుడుకు శాసనమండలి పదవి దక్కలేదు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించిన ఎస్సీవీనా యుడుకు... ఎన్నికల తరువాత ఆ పార్టీ సరైన గుర్తింపు ఇవ్వలేదు. ఆయన అనుచర వర్గానికి కూడా ఏ పనులు జరగడం లేదనే అసంతృప్తి ఉంది. అయినా ఎస్సీవీనాయుడు ఏనాడూ వైసీపీకి వ్యతిరే కంగా మాట్లాడలేదు. స్థానిక నేతల తీరు పట్ల కూడా అసంతృప్తి వ్యక్తం చేసిన దాఖలాలు లేవు. ఇందుకు కారణం అధిష్టానం తనకు న్యాయం చేస్తుందనే బలమైన నమ్మకం ఆయనలో ఉండటమే. అయితే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఈ నమ్మకం నిలబెట్టు కోలేదు. చివరి నిమిషంలో సిపాయి సుబ్రహ్మణ్యంను తెరమీదకు తీసుకువచ్చి శాసనమం డలి పదవి ఎస్సీవీనాయుడుకు దక్కకుండా చాలా మందే ప్రయత్నం చేశారు. చివరకు వారి మాటే నెగ్గించుకున్నారు. దీంతో ఎస్సీవీనాయుడుకు ఎమ్మెల్సీ పదవి దక్కలేదు. చివరి నిమిషం వరకు తనకు ఉన్న అన్ని మార్గాల్లో ఎస్సీవీ నాయుడు ప్రయత్నించినా ఫలితం లేక పోయింది. తనకు అన్యాయం జర గడంతో ఎస్సీవీనా యుడు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. అయినా ఆయన ఎక్కడా అసంతృప్తిగా మాట్లాడలేదు. శాసనమండలి అభ్యర్థులను ప్రకటించిన తరువాత మౌనంగా ఉంటున్నారు. భవిష్యత్ ప్రణాళిక ప్రకటించాలని అనుచరులు ఆయనపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ పెద్దాయన మాత్రం సహనం పాటించాలని సూచిస్తున్నారే తప్ప ఎక్కడా రాజకీయం మాట్లాడటం లేదు. ఈ నెల 13న జరగనున్న శాసనమండలి ఎన్నికలకు సంబంధించి శ్రీకాళహస్తి నియోజక వర్గంలో వైసీపీ, టీడీపీ, పీడీఎఫ్ అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అయితే ఎస్సీవీ నాయుడు కానీ... ఆయన అనుచర వర్గం కానీ ఎక్కడా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం లేదు. వీరంతా మౌనంగా ఉంటున్నారు. వీరు మౌనంగా ఉండటం వలన శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి నియోజకవర్గాల్లో ఎస్సీవీనాయుడు వర్గానికి చెందిన పట్టభద్రుల ఓట్లు చీలి పోయే అవకాశం ఉంది. ఇది ప్రతి పక్ష పార్టీకి లాభం చేకూరుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. శాసనమండలి ఎన్నికల్లో అధికార పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడును దూరంగా ఉంచుతారో... లేక కలుపుకుని ముందుకు వెళతారో వేచి చూడాల్సి ఉంది.

అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌లు అరెస్టు

- 24 కేజీల గంజాయి ఒక మోటార్ సైకిల్ స్వాధీనం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న అంతరాష్ట్ర గంజాయి దొంగలను పోలీసులు పట్టుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, సులూరుపేట ఎస్సై శ్రీ రవి బాబు, ఎం జ్ఞాన శేఖరు ,తడ ఎస్సై వి. శ్రీనివాసులు రెడ్డి, శ్రీహరికోట ఎస్సై ఎం .మనోజ్ కుమార్ తమ సిబ్బందితో కాపు కాసి సులూరుపేట లోని రైల్వే స్టేషన్ రోడ్ లోని పోస్ట్ ఆఫీస్ వద్ద 24 కేజీల గంజాయి (సుమారు 3 మూడు లక్షల 84 వేల రూపాయలు విలువచేసే) తోపాటు టిఎన్ 18 ఏపీ 20 23 నెంబర్ గల ఒక స్కూటీ, రెండు సెల్ ఫోన్లు స్వాధీన పరచుకున్నట్లు డిఎస్పి రాజగోపాల్ రెడ్డి సులూరుపేట పోలీస్టేషన్లో ఏర్పాటుచేసిన ఏవిలేకరుల సమావే శంలో తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గేమేల రాంబాబు, తమిళనాడు రాష్ట్రా కోయం బత్తూరు కి చెందిన ఈశ్వరన్ రమేష్, పండి సక్కెరై, తమిళనాడు రాష్ట్రం తిరువల్లూరు జిల్లాకు చెందిన జువైనల్ ను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సూళ్లూరుపేట శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సై రవి బాబు, జ్ఞాన శేఖర్, తడ ఎస్సై శ్రీనివాసరెడ్డి, శ్రీహరికోట ఎస్సై మనోజ్ కుమార్ ను పోలీసులు కే. చంద్రయ్య, ఎన్. సీనయ్య, కె. కృష్ణ ,ఎన్. గిరి బాబు, వై. సుబ్రహ్మణ్యం, వి. కిరణ్ బాబులను డిఎస్పి అభినందించారు. వీరికి త్వరలోనే రివార్డులు కూడా అందజేస్తామన్నారు. అక్రమంగా గంజాయి రవాణా చేస్తే వారిపై పీడి యాట్ నమోదు చేస్తామని డిఎస్పి హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు మన రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా చేయాలన్న ఆదేశాలతో గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నామని తెలిపారు.

ఢిల్లీ బాబు ప్రచారం



విశాలాంధ్ర - వెంకటగిరి: మన ముఖ్యమంత్రివర్యులైన వైయస్ జగన్ మెహన్ రెడ్డి గారు బలపరచిన ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గార్ల తరపున వెంక టగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన వెంకటగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ కన్వీనర్ మరియు 21వ వార్డు కౌన్సిలర్ శ్రీ గుమ్మళపు ఢిల్లీ బాబు వెంకటగిరి టౌన్ 21 వ వార్డ్ నందు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన వెంకటగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ కన్వీనర్ మరియు 21వ వార్డు కౌన్సిలర్ శ్రీ గుమ్మళపు ఢిల్లీ బాబు 13/03/2023 న జరగనున్న ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎన్నికల్లో పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గార్లకు మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ పఠాన్ తాజుద్దిన్ మునిరాజ రబ్బాని మున్నా బాబా వలి,జయచంద్ర పూర్ణ మెదలగు వారు పాల్గొన్నారు.

నేదురు మల్లి విగ్రహం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర -వెంకటగిరి: నేదురుమల్లి కుటుంబం అంటేనే అభివృద్ధి.జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాజ్యలక్ష్మమ్మ మంత్రిగా ఉన్నప్పుడు ఇద్దరు కలిసి వెంకటగిరిని తరతరాలు గుర్తుండిపోయే తట్టుక ఎంతో అభివృద్ధి చేశారు. ఈ క్రమంలో వెంకటగిరి ప్రాతంలో 9 బెటాలియన్, హ్యాండ్లూమ్ టెక్నాలజీ కాలేజీ,సెంట్రల్ గవర్నమెంట్ మోడల్ స్కూల్ మరియు కాలేజీ,ప్రఖ్యాత గాంచిన కేంద్ర విశ్వవిద్యాలయం ,గురుకుల పాఠశాల, వెంకటగిరిని మునిసిపాలిటీగా తీర్చిదిద్దారు మరియు వెంకటగిరి ప్రజలకు ఎనలేని సేవలు చేశారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి గారు వెంకటగిరి మునిసిపాలిటీ ఎంతో అభివృద్ధి చేయాలని కోరుతు 14వ వార్డ్ కౌన్సిలర్ అరి శంకరయ్య.ఇన్ని మంచి పనులు చేసిన నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి గారికి వెంకటగిరి క్రాస్ రోడ్ సెంటర్ లో సిలా విగ్రహాన్ని పెట్టాలని వెంకటగిరి ప్రజలు మరియు 14 వార్డ్ కౌన్సిలర్ అరి శంకరయ్యగారు కోరుతూ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రాంకుమార్ రెడ్డిగారిని కోరుతున్నారు.

సివిఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు

విశాలాంధ్ర - చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం గ్రామం సి వి ఎస్ ఆర్ జూనియర్ కళాశాల నందు గురువారం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సును నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ విచ్చేసి పలు చట్టాల పట్ల అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహాలు చేయడం చట్ట విరుద్ధమని అలా వివాహాలు చేయడం వలన ఆడపిల్లలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని శక్తివంతమైన బిడ్డలను ప్రసవించలేరని కావున ప్రతి ఒక్క గ్రామాలలో పట్టణాలలో బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే తక్షణం అధికారులకు తెలపాలని అలాగే కళాశాలలో చదువుకునే విద్యార్థిని,విద్యార్థులు తోటి విద్యార్థులను సోదరులు గాను స్నేహితులుగాను భావించాలని అలాకాకుండా తమకంటే కింద స్థాయి తరగతులలో చదివే వారిని చులకనగా చూసి తోటి విద్యార్థులలో అపహాస్యమునకు గురి చేస్తే వారు మానసికంగా శోభకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం చదువు మానివేయడం కళాశాలను వదిలి దూరంగా వెళ్లి పోవడం లాంటి జరుగుతాయని విద్యార్థులు అలాంటి అలవాట్లు అలవర్చుకోకుండా సమానత్వంగా అందరూ ఒకటే అన్న భావనతో మెలగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి,న్యాయవాదులు బాబురెడ్డి,పి వి రమణ,దాసరి అశోక్ కాంబ్లే,సూర్య,సాగర్,మస్తాన్,లోక్ అదాలత్ స్టాఫ్ ఉష,కళాశాల ప్రిన్సిపాల్ జంగిడి బాబు,కళాశాల అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - వెంకటగిరి : గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగముగా...వెంకటగిరి టౌన్ లో 9 వార్డ్ టీచర్స్ కాలనీ నందు స్థానిక %మీాజ% ఓటర్లను కలసి మొదటి ప్రాధాన్యత ఓటు కంచర్ల శ్రీకాంత్ గారికి వేయాలని ప్రచారంలో పాల్గొన్నవెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జీవర్యులు మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లోహిత్ ప్రచారంలో పాల్గొన్నారు ఎమోషనల్ ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రతి ఒక్క వాటర్ ఇంటికి వెళ్లి తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని కోరారులిఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గంగధర్, క్లస్టర్ ఇంఛార్జీలు పులుకొల్లు రాజేశ్వరరావు, తాండవ చంద్రారెడ్డి, అవ్వారు సత్యనారాయణ, యూనిట్ ఇంఛార్జీలు ప్రసాద్, మంకు ఆనంద్, తాళ్ల చంద్రశేఖర్, సుధాకర్, చలపతి, చొప్పా వెంకటరమణ, టౌన్ ప్రధాన కార్యదర్శి గల్లా శ్రీనివాసులు, టౌన్ సెల్ అధ్యక్షులు మల్లారం బాబు, వార్డ్ నాయకులు భాస్కర్ రెడ్డి, తాంబరా గంగధర్, కాపా శ్రీనివాసులు, గంగరాజు,25 వార్డ్ నరసింహులు, యువత నాయకులు, నాయకులు, వార్డ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భాష కుటుంబ సభ్యులు పరామర్శించిన బొలిగల

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి టౌన్, మాసాపేటకు చెందిన డాక్టర్ షేక్ సంధాని భాష ఇటీవల హత్యకు గురై మరణించిన విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ , ఈ రోజు ఉదయం మాసాపేటలో వారి స్వగృహానికి వెళ్లి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి పరామర్శించారు.లిషేక్ సంధాని భాషకి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి యజేసిన డాక్టర్ మస్తాన్ యాదవ్ ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టనాయకులు ,కార్యకర్తలు, అభిమానులు,డాక్టర్ మస్తాన్ యాదవ్ గారు స్నేహితులు పాల్గొన్నారు.

వైసీపీ అధికార గర్వాన్ని ఓడించండి

-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఈనెల 13వ తేదీన జరగనున్న తూర్పు రాయలసీమ శాసనమం డలి ఎన్నికల్లో అధికార పార్టీ వైసీపీ గర్వాన్ని ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీని వాసరావు మేధావులకు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆయన వామపక్ష పార్టీలు, వాటి అనుబంధ సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గద్దెనెక్కాక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని వాపోయారు. తరగతి గదుల్లో విద్యావంతులను తయారు చేయాల్సిన అధ్యాపకులపై యాప్ లు బోధనేతర పనులతో కక్ష సాధింపులు మొదల య్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం నూతన పీఆర్సీని అమలు చేయకపోవడం కారణంగా ఒక్క ఉపాధ్యాయుడు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలు నష్టపోతు న్నారన్నారు. ప్రతి యేటా జాబ్ క్యాలెండర్ లేకపోవడం వలన ఎంతోమంది యువత వలస కార్మికులుగా మారిపోతు న్నారన్నారు. నిరుద్యోగ యువతను, ఉపాధ్యాయులను ఇన్ని రకాలుగా వంచించినా కూడా జగన్ ప్రభుత్వం తగుదునమ్మా అంటూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడుక్కోవడం విడ్డూరంగా ఉందన్నారు. దొంగ ఓట్లు, డబ్బు, దౌర్జన్యాలతో గెలిచేందుకు అధికార పార్టీ వ్యూహ రచన చేస్తోందన్నారు. మేధావి వర్గం ఓటర్లు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పి పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్య ర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు వందవాసి నాగ రాజు, అంగేరి పుల్లయ్య, గంధం మణి, సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే. తులసి రాజన్, సహాయ కార్యదర్శి మించల శివకుమార్, పట్టణ కార్యదర్శి వేడాం గోపి, బుచ్చినాయుడుకండ్రిగ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, అఖిల భారత యువజన సంఘం ఏరియా కార్యదర్శి మల్లికార్జున, ముని తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపరులు పోటీ చేయడం దురదృష్టకరం

సీపీఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - గూడూరు : ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అవినీతి పరులు, క్రిమినల్ కేసులున్న అభ్యర్థులు బరిలో ఉండడం దురదృష్టకరమని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ.సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపరులు, క్రిమినల్ కేసులు ఉన్నటువంటి వారు పోటీ చేయడం మన దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు జొరబడి కలుషితం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 13వ తేదిన జరిగే శాసనసభ ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డిని, పిడిఎఫ్. ఎమ్మెల్సీ ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబు రెడ్డిలను తొలి ప్రాధాన్యత జటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికలు నీతి నిజాయితీకి అక్రమాలు అన్యాయాలకు మధ్య పోటీగా మారాయన్నారు. గతంలో పిడిఎఫ్ అభ్యర్థులు నాలుగు సార్లు ప్రకాశం-చిత్తూరు-నెల్లూరు జిల్లాలో పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారని, అలాగే డి.రామిరెడ్డి, వి.బాలసుబ్రమణ్యం లాంటి వారిని ముఖ్యంగా రాజకీయ విలువలు కాపాడినటువంటి వారిని, పట్టబద్రులు గెలిపించుకుంటూ వచ్చారని గుర్తు చేశారు. కలుషిత రాజకీయాలకు మన పట్టభద్రులు, ఉపాధ్యాయులు స్వస్తి పలకాల్సిన అవసరం ఉంద న్నారు. 2006 నుండి పిడిఎఫ్ అభ్యర్థులుగా గెలుపొందిన విఠపు, రామిరెడ్డి కార్మిక, ఉద్యోగుల, పట్టభద్రుల ప్రయోజనాలే తమ ప్రయోజనాలుగా భావించి శాసన మండలిలో ప్రజావాణిని వినిపిస్తూ వచ్చారన్నారు. నిరుద్యోగులు సమస్యలు, ఉద్యోగుల, పెన్షనర్ల, భద్రతను, కాపాడుకు ంటూ అధికార పార్టీల, ప్రజా వ్యతిరేక, విధానాల్ని, అప్రజా స్వామిక, విధానాన్ని శాసనమండలి ఎన్నికల్లో ఎదుర్కొంటూ, ఎండగడుతూ, వచ్చారన్నారు. ముఖ్యంగా యువజన, విద్యార్థి, ప్రజా ఉద్యమాలకు, బాసటగా నిలిచారన్నారు. ప్రజలందరికీ విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని, వీటి వ్యాపారీకరణకు వ్యతిరేకంగా ధైర్యంగా అలుపెరగని పోరాటం నడిపారన్నారు. ప్రస్తుతం మీగడ వెంకటేశ్వర్ రెడ్డిని, పొక్కిరెడ్డి బాబురెడ్డిని, గెలిపించుకోవడంతో శాసనమండలిలో ప్రజావాణిని వినిపించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీపీఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, చెన్నూరు శాఖ కార్యదర్శి గుర్రం రమణయ్య, ఆర్. శ్రీనివాసులు, బివి. రమణయ్య, అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, పి.మణి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద మశీదువీధిలో పాణకా ప్రచారం



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని 13వ వార్డు పెద్ద మశీదువీధిలో గురువారం స్వచ్ఛాంధ్ర ఛైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు ఇద్దరూ సౌమ్యులు, మేధావులన్నారు. తొలి ప్రాధాన్యత ఓటును వైసీపీ బలపరిచిన అభ్యర్థులకే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అన్నం మురళి, పఠాన్ అజీజ్ ఖాన్, షేక్. సంధాని, షేక్. హాషిం, గోపాల్, మునికుమార్ పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వంద శాతం రుణ రికవరీ చేయాలి

నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యా నిర్వహణ అధికారి శంకర్ బాబు

విశాలాంధ్ర - గూడూరు : బ్యాంకు లబ్దిదారులకు ఇచ్చిన రుణాలను వంద శాతం వసూలు చేయాలని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యా నిర్వహణ అధికారి శంకర్ బాబు అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని రాజా వీధిలో ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ గూడూరు డివిజన్ లో ఉన్న బ్యాంకు మేనేజర్లు సూపర్వైజర్లతో బ్యాంకు జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి శంకర్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. రికవరీ ఉన్న కేంద్ర సహకార బ్యాంక్ రుణాలు ఈ నెలాఖరులోపు కనీసం 95 శాతం వసూల య్యేలా మేనేజర్లు, సూపర్వైజర్లు పనిచేయాలని గూడూరు డివిజన్ బ్యాంక్ సిబ్బందిని ఆదేశిం చారు. బ్యాంకులవారీగా రావాల్సిన బకాయిల వివరాలను సమీక్షించారు. సిబ్బందికి పలు సూచ నలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022, 23 ఆర్థిక సంవత్సరానికి రుణాల రికవరీ 68 శాతం మాత్రమే ఉందన్నారు. దీనిని 95 శాతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్త రుణాలు 16 వందల కోట్ల రూపాయలు టార్గెట్ కాగా ఇప్పటివరకు 1350 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర సహకార బ్యాంకులు కంప్యూటరీకరణ ప్రారంభమైందన్నారు. కష్టమర్లకు వేగవం తంగా సేవలు అందుతాయని వెల్లడించారు. ఈ సమావేశంలో శ్రీధర్ రెడ్డి, రామానాయుడు, నారాయణ, శ్రీనివాసరావు, డివిజన్ లోని కేంద్ర సహకార బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ఉద్యోగ, ఉపాధ్యాయులపై

ప్రభుత్వం వేధింపులు మానుకోవాలి

- చిత్తూరులో వామపక్షాల ధర్నా

విశాలాంధ్ర- చిత్తూరు:: ఉద్యోగ, ఉపాధ్యాయులపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వేధింపులను మానుకోవాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా గురువారం చిత్తూరు జిల్లా కేంద్రం లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ,సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శులు ఎస్. నాగరాజు, వాడ గంగరాజు లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్ష పెంచుకొని వారిని వేధించడం జగన్మోహన్ రెడ్డికి తగదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లపై చేస్తున్న పోరాటాలకు సిపిఐ, సిపిఎం పార్టీల రాష్ట్ర సమితి పిలుపు మేరకు 26 జిల్లాల్లో నిరసన, ధర్నాలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలోని అన్ని ప్రభుత్వాలకు చేదోడుగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ విధానాలను కిందిస్థాయి ప్రజలకు తీసుకెళుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులు వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని నిలదీసినందుకు వారిపై కక్షగట్టుకుని వారిని వేదించడం గురిచేయడం దుర్మార్గమన్నారు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు తమ పాదయాత్రలో అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని ఒక వారం లోపు రద్దు చేస్తామని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే తన మాట మార్చడం శోచనీయమన్నారు. ఉద్యోగుల ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని ఆందోళనకు సిద్ధమైతే వారిని అన్ని రకాలుగా మానసి కంగా వేధించడం, భయభ్రాంతులు చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, ప్రతి నెల జీతాలు ఒకటో తారీఖున చెల్లించాలని ప్రభుత్వానికి సేవ చేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ ప్రతినెల సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు చేస్తున్నటువంటి పోరాటాలకు సిపిఐ సిపిఎం పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్ష పోరాటంలో కూడా భాగస్వామ్యం కావలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పి. చైతన్య, కాంజీవరం సురేంద్ర , సిపిఐ నాయకులు సిపిఐ నాయకులు దాసరి చంద్ర, విజయ గౌరీ, జమీలబి, కోమల, రఘు, నాగరాజా, మణెమ్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేటినుండి 10వ తరగతి విద్యార్థులకు ఫ్రిఫైనల్ ఎక్సమ్స్ ప్రారంభం

పలమనేరు - విశాలాంధ్ర: నేటి నుండి 2022-23 అకడమిక్ సంవత్సరంలో చెదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ ఎక్సమ్స్ ప్రారంభం అయింది. చివరి ఎక్సమ్ ఈనెల 17వ తేదీన ముగిస్తున్నది. ఈ సందర్భంగా ఎంఈఓ లీలారాణి మాట్లాడుతూ... ప్రతిరోజు ఆయా సబ్జెక్ట్ ఎక్సమ్ డేట్ ప్రకారం ఒక గంట ముందు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎక్సమ్స్ క్వశ్చన్ పెప్పర్ తీసుకోవాలని విద్యార్థులు ఈ ఎక్సమ్ ని పబ్లిక్ ఎక్సమ్స్‌గా ఫీలువుతూ సమయాన్ని వృధా చేయక కష్టపడి చదవి రాయాలని రాబోయే పబ్లిక్ ఎగ్జామ్స్ కూడా బాగా రాయాలని విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గురు వారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలను సందర్శించి ఎక్సమ్ కు సంభందించి విద్యార్థులకు ఉపాధ్యాయులుకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందనారు.

వైసీపీ అభ్యర్థిని గెలిపించండి : వైసీపీ మండల కన్వీనర్ భాగరెడ్డి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలని వైసీపీ మండల కన్వీనర్ భాగరెడ్డి కోరినారు. గురువారం ఎమ్మెల్సీ అభ్యర్థి తరుపున మండలం లోని కోగిలేరు, నాగిరెడ్డి పల్లి, రాయలపేట,కొలత్తూరు, వీరపల్లి, పెద్ద కప్పాలి పంచాయతీ లలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టభద్రులు వారి యెక్క ఓటును వైసీపీ అభ్యర్థి కి వేసి గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమం లో సింగల్ విండో అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ జి డి బాబు, సర్పంచ్ సంగమ్ అధ్యక్షులు హరినాథ్, ఏఎంసీ డైరెక్టర్ సురేష్, వైసీపీ నాయకులు రాజారెడ్డి, మోహన్ రెడ్డి లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఎన్నికల కోడ్ వర్తించదా...!

- ఫ్లెక్సీలు, బ్యానర్లు ఆయనకే పరిమితమా

విశాలాంధ్ర -తిరుపతి : చంద్రగిరి నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ఎన్నికల కోడ్ ను ఉల్లఘించారని ఉమ్మడి ఏపీ ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ బడి సుధాయాదవ్ ఆరోపించారు. గురువారం తిరుపతి రూరల్ మండలం పుదిపట్లలోని బడి సుధా యాదవ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ వైసీపీ ఆత్మీయ సభకు తరలిరావాలని పిలుపునిస్తూ నియోజకవర్గంలో విచ్చలవిడిగా పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నేను బిపి మండల్ విగ్రహావిష్కరణకు, జ్యోతి రావుపూలే జయం తికి గోడ పత్రికలు అంటిస్తే అధికారులు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాలతో హుటాహుటిన తొలగించారన్నారు.ఇప్పుడూ ఎన్నికల కోడ్ సమయంలో సభలు ,సమావేశాలు నిర్వహించరాదని ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేయకూడదని తెలిసిన అధికార దర్పంతో యధేచ్ఛగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి సభకు ఆహ్వానిస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఫ్లెక్సీలు,బ్యానర్లు రహిత నియోజ కవర్గంగా ఉండాలని పిలుపునిచ్చిన స్థానిక ప్రజాప్రతినిధి ఇలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని,ఆయన విజ్ఞతకే తెలియాలన్నారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారని స్థానిక అధికారులు నుండి జిల్లా స్థాయి అధికారి వరకు ఫిర్యాదు చేసిన స్పందించ లేదని వాపోయారు.ఎన్నికల కోడ్ ను యధేచ్ఛగా వైసీపీఉల్లంఘిస్తున్నా పట్టించు కోని అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని అన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతి

పలమనేరు - విశాలాంధ్ర: గుర్తుతెలియని మహిళ మృతి చెందిన సంఘటన నక్కన పల్లె కాలవలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు కథనం మేరకు వివరాలు ఇలా.... గుర్తుతెలియని మహిళ వయస్సు సుమారు(50) సంవత్సరాలు పలమనేరు మండలం మోరం పంచాయతీ హనుమంత్ రెడ్డి వ్యవసాయ భూమి వద్దగల నక్కపల్లి కాలువలో పడి మర ణించి యున్నది. ఈమె గురించి పూర్తి వివరాలు తెలిసిన వాళ్ళు ఎవరైనా ఉంటే పలమనేరు పోలీస్ ఆమె వివరాలు తెలియజేయాలని ఎస్సై నాగరాజు సెల్ నెంబర్9440796734 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

పోలింగ్ విధులలో బాధ్యాతాయుతంగా వ్యవహరించాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: ప్రకాశం , నెల్లూరు , చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా పిఓలు,ఎ పిఓ లు పోలింగ్ విధులను సమర్ధ వంతంగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ నెల 13 న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులుగా నియామకం కాబడ్డ వారికి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రెండవ సారి శిక్షణా తరగతులు గురు వారం చిత్తూరులోని పి వి కె ఎన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ తరగతులను జిల్లా జాయింట్ కలెక్టర్ వారుపరిశీలించారు. ఎఆర్ఓ మరియు డి ఆర్ ఓ ఎస్.రాజ శేఖర్ శిక్షణ తరగతు ల నిర్వహణ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశంనెల్లూరు చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయులు నియోజకవర్గ ఎం ఎల్ సి ఎన్నికలు మార్చి 13 న జరగ నున్నాయని,పోలింగ్ ఉదయం.8 గం.ల నుండి సాయంత్రం 4 గం. లవరకుఉంటుందని,పోలింగ్ నిర్వ హణ కు ఈ నెల 12 వతేది ఉ.7 గంటల కల్లా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలైన డివిజన్ కేంద్రాలకు పి ఓ లు, ఎపిఓలు,ఓ పి ఓ లు చేరుకుని పోలిం గ్ మెటీరియల్ ను తీసుకొని చెక్ లిస్టు ప్రకారము మెటీరి యల్(బ్యాలెట్ బాక్స్ లు, పేపర్ సీల్, రెండురకాల బ్యాలె ట్ పేపర్స్,ఎలెక్టోరల్ రోల్స్ మొదలగు నవి) ఉన్నది లేనిది సరిచూసుకోవాలన్నారు. అనంతరం పిఓ,ఎపిఓ,ఓపిఓ, మైక్రో అబ్జర్వర్ అందరూ ఒక బృందంగా వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ కు సాయంత్రంలోపు చేరుకొని రాత్రికి బస చేయాలన్నారు.. పోలింగ్ కేంద్రంలో వసతులకు సంబం ధించి ప్రతి పోలింగ్ స్టేషన్ నందు బి ఎల్ ఓ లు,వీఆర్ఓ లను అనుసంధానం చేయ డం జరిగిందనివీరితో సమన్వయం చేసుకోవాలన్నారు. నిష్పక్షపాతంగా ఎన్ని కల నిర్వహణకు ఎన్నికల సంఘం ప్రిసైడింగ్ అధికారుల కు ఇచ్చిన హ్యాండ్ బుక్ లోని అంశాల ను క్షుణ్ణంగా అర్థం చేసుకుని ఎన్నికల నిర్వహణ రోజున బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ, బ్యాలెట్ పేపర్లు, పి ఓ డైరీ, తదితర అంశాలకు సంబంధించిన ఎటు వంటి పొరపాట్ల కు తావ్వివ్వరాదన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ ఏజెంట్ లకు పాసుల పంపిణీ వారికి సీటింగ్ ఏర్పాట్లు ఉ.7 గంటలకు పూర్తి చేసి ఉ.8 గం.లకు పోలింగ్ ప్రారంభమ య్యేలా ప్రిసైడింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.పోలింగ్ నిర్వహణలో భాగంగా పోలైన ఓట్ల శాతాన్ని ప్రతి గంటకు ఒకసారి రిపోర్టును అంద జేయాలన్నారు. పోలింగ్ పూర్తి అయిన అనంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి సంతకాలు తీసుకొని రెవిన్యూ డివిజన్ రిసెప్షన్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్ కు బ్యాలెట్ బ్యాక్‌లను చేర్చాల్సి ఉంటుందని దీనితో పాటు పి.ఓ. డైరీ ఇతర ప్రొఫార్మాలను అందజేయాలన్నారు.ఈ శిక్షణా కార్య క్రమానికి జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎ పి సి వెంకటరమణారెడ్డి, చిత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం ఆర్ డి ఓ లు రేణుకా,సృజన,శివయ్య,పి ఓ లు,ఎపిఓ లు,పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లను ఎవరు ఉపేక్షించవద్దు: మాజీ మంత్రి

విశాలాంధ్ర - పలమనేరు :తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటును 1 నెంబర్ పై వేసి గెలిపించాలని కోరిన మాజీ మంత్రివర్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి ఇక చాలా చోట్ల బోగస్ ఓట్లు నమోదు అయ్యాయని బోగస్ ఓటు వేసేవారు మరియు భోగస్ ఓట్లను ధ్రువీకరించే అధికారులు సైతం శిక్షార్హులవుతారని ఆయన పేర్కొన్నారు. కాబట్టి బోగస్ ఓట్లను ఎవరూ ఉపేక్షించవద్దని అధికారులు అలాంటి వాటిని అడ్డుకొని పారదర్శకంగా, సజావుగా ఎన్నికలు సాగేలా చూడాలని ఆయన కోరారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి :మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - పుంగనూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఒకటో వార్డులో వార్డు కౌన్సిలర్ జేఎంసి నరసింహులు తో కలిసి ప్రచారం చేయడం జరిగింది పట్టా బద్రులను కలిసి మీ అమూల్యమైన ఓటును మార్చి 13వ తేదీన వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డికి వేయాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి మొన్న పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టే విధంగా వర్క్ షాప్ నిర్వహించి అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేయడం జరిగిందని తెలిపారు నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేసే విధంగా అనేక కార్యక్రమాలను మా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేయాలి : మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర -చిత్తూరు: ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజవర్గానికి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్ విజయానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి ఎమ్మెల్సీ దొరబాబు పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గారికి 1నెంబర్ అనే అంకెను వేసి అత్నని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పైన నిరుద్యోగ యువతీ యువకుల కు వ్యతిరేక ఉందని దీని దృష్టిలో ఉంచుకొని ముమ్మరంగా ప్రచారం చేసి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కాజూరు బాలాజీ ,కటారి హేమలత మోహన్ రాజ్ , సిఎంటి త్యాగరాజన్ ,శశికర్ బాబు, మేషక్, దుర్గా చౌదరి,గోపాలకృష్ణ, జాఫర్, శోభన్ బాబు, సురేష్ ,కుమార్, గుణశేఖర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర -చిత్తూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నగరంలో పలు డివిజన్లో ప్రచారం చేశారు. వెహికల్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పెర్నీటి శ్యామప్రసాద్ రెడ్డి నీ గెలిపించాలని ఓటర్లకు విన్నవిస్తూ కరపత్రాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు .

ఎంఎల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: బాబురెడ్డి

విశాలాంధ్ర - రామకుప్పం : పట్టభద్రులు మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైస్సార్సీపీ బలపరచిన అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన గెలుపుకు కృషి చేయాలని మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఓటర్లను కోరారు గురువారం విజలాపురం, కెంచనబల్ల పంచాయతీల పరిధిలో ఎంఎల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎంఎల్సీ ఎన్నికల్లో శ్యామ్ ప్రసాద్ గెలుపే లక్ష్యం గా పనిచేయాలని వైసీపీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు శ్యామ్ ప్రసాద్ ను గెలిపించుకున్నట్లైతే యువత భవిష్యత్తు బాగుంటుందని యువతకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు కార్యక్రమం లో జెడ్పీటీసీ నితిన్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు మురళి, తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటలో చెలరేగిన మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని దండుపాళ్యం రోడ్డులో శనేశ్వర స్వామి ఆలయం వెనుక భాగాన ఉన్న మామిడి తోటలో మంటలు చెలరేగి తోట దగ్ధం అవుతుండగా స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సుబ్బరాజు ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సుబ్బరాజు మాట్లాడుతూ ఈ మామిడి తోట పట్టణంలోని కే వెంకట్ రాజు కుమారుడు చిన్నబాబు కు సంబంధించినదిగా గుర్తించడం జరిగిందని ఈ ప్రమాదం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధూమపానం చేసి అక్కడ పారి వేయడం వలన ఈ మంటలు ఏర్పడ్డాయని తెలిపారు సుమారు 20000 రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనాకు రావడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం ఈ మోహన్ ఇమ్మానియేల్ కే మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను ఆశీర్వదించి గెలిపించండి

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలను పట్టభద్రుల ఓటర్లు, ఉపాధ్యాయ ఓటర్లు ఆశీర్వదించి, గెలిపించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరారు. గురువారం శ్రీకాళహస్తి పట్టణం 1వ వార్డు(వి.ఎం. పల్లి) నుండి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న బలపరిచిన శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా పట్టభద్రుల వాణిని శాసనమండలంలో వినిపించవచ్చని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరికి బ్యాలెట్ నమూనా పత్రాలతో ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించాలని సూచించారు. బ్యాలెట్ నమూనా, ఓటు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన బాధ్య త మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ ఆప్కో డైరెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ మిద్దెల హరి, లోకేష్ యాదవ్, పగడాల రాజు, పసల రమణయ్యా, పసల రామచంద్రయ్య, పసల సురేష్, పసల సుమతి, పసల కుమారస్వామి, పసల కృష్ణయ్య, పసల భార్గవ్, కయ్యూరి విజయ్, వసంత, సునీల్, పసల రవి, పూల కృష్ణయ్య, పంతు లు, కంట ఉదయ్ కుమార్, సెన్నిరు కుప్పం శేఖర్, బుషేంద్ర మని, పులి రామచంద్ర, చిట్టి వెలుజయ గోపాల్, సళ్ళ జయరమయ్యా, మధు రెడ్డి, శ్రీవారి సురేష్, కంచి గురవయ్య, పఠాన్ ఫరీద్, మురళీ యాదవ్, షర్మిల టాగోర్, భారతి, సోము, సుధాకర్, జగదీశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కళాశాల భవన నిర్మాణాలను పూర్తిచేయండి

-డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం: అర్థాంతరంగా నిలిచిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కళత్తూరు నారాయనస్వామి అన్నారు. పనులు ఆగిపోయిన కళాశాల భవనాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుందని, అలాంటి విద్యాలయాల నిర్మాణాన్ని అర్థాంతరంగా నిలిపి వేయకండని గుత్తేదారులను ఆదేశించారు. బిల్లులు మంజూరు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని, ఆగిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టిన చారిత్రక కట్టడమైన రాణిమహల్ మరమ్మత్తుకు సీఎంతో సంప్రదించి త్వరలో నిధులు మంజూరు చేసి రాణీ మహల్ కి పూర్వ వైభవం తీసుకోస్తానని హామీ ఇచ్చారు. మంత్రి వెంట ఎంపీపీ లతబాలాజీ , మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ,రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి దనంజయరెడ్డి, ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హమీద్ ఖాన్, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి మండల కోఆప్షన్మెంటర్ పట్నం ప్రబాకరరెడ్డి, శేఖర్ రాజు,ఈవి చంద్ర శేఖర్ రాజు,పురందర్ పలువురు ఉన్నారు. అర్థాంతరంగా అగిన ప్రభుత్వ డిగ్రీకళాశాల భవనాన్ని పరిశీలిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి.

తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించింది

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: గ్రామాల్లో నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు గురువారం నాడు వెజ్ పల్లి నెల్లేపల్లి కోటగారం సచివాలయ పరిధిలో ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ వేసవికాలం కాబట్టి పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది గ్రామాల్లో ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు అదేవిధంగా ఎక్కడైనా అవసరమైన చోట నీటి ట్యాంకుల ద్వారా నీరు సరఫరా చేయాలని ఆమె అన్నారు ఎక్కడైనా నీటి సమస్య ఉందని ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పౌర సేవలు సకాలంలో అందించాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పౌర సేవలను సకాలంలో అందించాలని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు. పులిచెర్ల మండలం దిగువ పోకలవారిపల్లె సచివాలయాన్ని గురువారం ఎంపీడీవో తనిఖీ చేశారు. సచివాలయంలో సిబ్బంది హాజరు, బయోమెట్రిక్ విధానం పౌర సేవల రిజిస్టర్ ను పరిశీలించారు. గ్రామాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఎంపీడీవో వెంట సర్పంచ్ పోకల ఉమాదేవి గంగయ్య, సరోజమ్మచంగల్ రాయులు, ఎంపీటీసీ పోకల చంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు జోరుగా ప్రచారం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీకాంత్ కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ రాజంపేట కార్యనిర్వహణ కార్యదర్శులు లెక్కల ధనంజయ నాయుడు , సుబ్బారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మునికృష్ణమ నాయుడు,టిడిపిమండల కార్యదర్శి బండ్ల రమేష్, కుమార్ రెడ్డి,పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచార కమిటీ నెంబర్ అన్సర్ భాష , మల్లెల సురేష్ ,నజీర్, రమణ చంగల్రాయలు, సుబ్రహ్మణ్యం ,సాగర్ శంకర ,సుబ్రహ్మణ్యం రమణ ,సునీల్, మధుసూదన్ రెడ్డి ,యర్రం రాజు,అరుణాచలం నాయుడు,వెంకటేష్,గోపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టబద్ధమైన హక్కులపై అవగాహన

పలమనేరు - విశాలాంధ్ర : స్థానిక శ్రీ వర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వి మెన్ ఎన్ పవర్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు చట్టబ ద్ధమైన హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విజయ శేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ...ఆడపిల్లలు చక్కగా చదువుకొని చట్టాలపై అవగాహన కలిగి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పలమ నేరు పట్టణ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ షా హాజరై మాట్లాడు తూ... రాజ్యాంగ బద్ధంగా మహిళల సంరక్షణ కోసం ఉన్న దిశా చట్టం గృహ హింస చట్టం వంటి చట్టాలను విద్యార్థులకు అవగాహన కలిగించారు. ప్రతి మహిళకు చట్టం ఒక ఆయుధంగా దోహదపడుతుందని తెలిపారు.చట్టాలను అవగాహన చేసుకోవడం వల్ల మహిళల్లో ధైర్యం పెరుగుతుందనితెలిపారు. విమెన్ ఎన్ పవర్ మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎం సంధ్య రాణి సమన్వ యకర్తగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి,డాక్టర్‌వాసు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

శిలాఫలకాన్ని తొలగించిన సర్పంచు

విశాలాంధ్ర - వి కోట: మండల పరిధిలోని కృష్ణాపురం పంచాయతీ లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో నాడు-నేడు మనబడి పథకాల కింద సుమారు 20.88లక్షల రూపాయలతో పనులు చేపట్టారు. ఇక పాఠశాల ప్రారంభోత్సవం సంద ర్భంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఇది జరిగి కొన్ని నెలలు కావస్తోంది. అయితే ఆ శిలాఫలకంలో స్థానిక సర్పంచ్ సి. రమేష్ కు బదులుగా సి. సురేష్ అని ముద్రించారు. దీనిని అప్పట్లో ఎవరూ గమనించక పోగా ఇటీవల ఈ శిలాఫలకం పై పేరు మారిపోయిన విష యాన్ని గుర్తించిన కొందరు నవ్వుకుంటూ ఒకరికొకరు పంచాయతీ మొత్తం ప్రచారం చేసుకుంటున్న విషయం తెలిసి ఆవేదన చెందిన సర్పంచ్ రమేష్ ఈ విషయాన్ని మండల స్థాయి అధికారుల దృష్టికి అలాగే నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేక పోవడంతో తనే శిలా ఫలకాన్ని తొలగించు కున్నారు. పొరపాటు ఎక్కడ జరిగిందో కాని సవరించి సరిదిద్దేందుకు ఎవరూ సహకరించకపోవడం గమనార్హం.

మన అందరి నమ్మకం జగనన్న ఒక్కడే : బియ్యపు

విశాలాంధ్ర - రేణిగుంట : మన అందరి నమ్మకం రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఒక్కడే అని బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. రేణిగుంట పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రేణిగుంట మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పై విదంగా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 18వ తేదీ నుండి నిర్వ హించ తలపెట్టిన "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమాన్ని అందరూ సమన్వ యంతో విజయవంతం చేయాలన్నారు. రేణిగుంట టౌన్ కి నీటి కొరత లేకుండా 12 కోట్ల వ్యయంతో తెలుగు గంగ రెండవ పైప్ లైన్ తీసుకొచ్చామనారు. అంతేకాకుండా రేణిగుంటకు గుండె లాగా ఉన్న రాణిగుంట ను అభివృధి కోసం తుడ వాలతో మాట్లాడి 3 కోట్లు వ్యయంతో సుందరికర్ణగ చేస్తున్నాం అని తెలిపారు.అలాగే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యాం ప్రసాద్ రెడ్డి మరియు చంద్రశేఖర్ రెడ్డి నీ ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అత్యధిక మెజార్టీ వచ్చేలా చూడాలన్నారు తమ పరిధిలోని గ్రామాలలో పట్టభద్రులను గుర్తించి ఓటు వేయమని అభ్యర్థించాలని కోరారు. జగనన్న అమలు చేస్తున్న పథకాలను అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించాలని, అలాగే దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సచి వాలయ వ్యవస్థను తీసుకువచ్చి సుమారు 6 లక్షల మంది పైగా నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించారని పట్టబద్రుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి సిపాయ్ సుబ్రమణ్యం, ఎంపిపి హరిప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ సంధ్య, గిరిధర్ రెడ్డి, వైస్ ఎంపిపి సుజాత, వైస్ ఎంపిపి భారతమ్మ, సర్పంచ్ నగేష్,ఉప్ప సర్పంచ్ ఇర్ఫాన్, జిల్లా వనే రెడ్డి సంఘం అధ్యక్షులు తిరుమల రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆభరణాలను భద్రపరచడానికి లాకర్ విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ, శ్రీకాళహస్తీశ్వర స్వామివారి బంగారు ఆభరణాలను భద్రపరచడానికి శ్రీకాళహస్తి పట్టణంలోని సునీల్ జువెలర్స్ అధినేత సునీల్ కుమార్ గురువారం పెద్ద లాకర్ బహూకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయ ఏఈవో సతీష్ మాలిక్ టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో గర్భిణీలకు భోజనాలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వివిఎస్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ నందిమండలం బాలకృష్ణం రాజు దాతృత్వంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిరుపేద గర్భిణీలకు భోజనాలు (వెజిటబుల్ రైస్, గుడ్డు, బిస్కెట్ ప్యాకెట్, అరటిపండు, వాటర్ బాటిల్) పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేవివి ఉపాధ్యక్షులు చెంచునారాయణ మాట్లాడుతూ జేవివికి అన్నివిధాలా సహకారాన్ని అందించడమే కాకుండా ప్రతి సంవత్సరం మార్చి, సెప్టెంబర్ నెలల్లో ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు భోజనాల పంపిణీకి దాతగా వ్యవహరిస్తున్నారని నందిమండలం సేవలను కొనియాడారు. అలాగే సొంతంగా అనేక కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. జేవివి తొమ్మిదేళ్లుగా గర్భిణీలకు ప్రతి నెలా క్రమం తప్పకుండా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణంరాజు, చెంచునారాయణ, రామమోహన్, ప్రభాకర్, కటకం శ్రీను, గుర్రం విజయ్ బాబు, మస్తాన్, విజయ్, విష్ణు, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ ప్రభుత్వానికి ఓటుతో సమాధానం చెప్పండి

నియోజకవర్గ ప్రజలకు అయితాబత్తుల ఆనంద్ పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : నిరంకుశ ప్రభుత్వ పాలకులకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటుతో సమాధానం చెప్పాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు అయితాబత్తుల ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికలలో డబ్బులు వెదజల్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు. అవినీతి, ఫెయిల్యూర్ సీఎం వద్దనుకుంటే టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లు, బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, ఇజ్రాయెల్ కుమార్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతచెట్టుకు నిప్పు ఘటనలో విఆర్ఓ సేవలు భేష్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మండలం మాదిరిపల్లి గ్రామం మధ్యలో ఉన్న పురాతన చింత చెట్టు కి నిప్పు అంటించిన సంఘటనతో రెండు ఇళ్లమీద పడి ఇళ్లు ధ్వంసం అయిన ఘటనలో విఆర్ఓ చైతన్య స్పందించి బాధితులకు అందించిన సేవలు భేష్ అని గ్రామస్తులు, బాధితులు అన్నారు. శ్రీకాళహస్తి మండలం, గోవిందరావు పల్లి పంచాయతీ లోని, మాదిరిపల్లి గ్రామం మధ్యలో ఉన్న పురాతన చింత చెట్టుకి నిప్పు అంటించడంతో ఎవరు అయితే నిప్పులంటిచ్చారో వారి ఇంటి మీద, వేరొకరి ఇంటి మీద పడడం జరిగింది. ఈ విషయం గురించి స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వలేదు. యం.ఆర్.ఓ జరీనా అదేశాలులతో వెంటనే స్పందించిన విఆర్ఓ చైతన్య హుటాహుటిన భీమవరం గ్రామం నుండి బయలుదేరి మాధవగిరి పల్లి వచ్చి వెంటనే ఫైర్ ఇంజిన్ రప్పించి మంటలను అర్పివేయడం సమయస్ఫూర్తి అని పలువురు అన్నారు. ఈ సహాయక చర్యలలో ఇనగలూరు సర్పంచ్ నాగరాజు రెడ్డి, వి. సుబ్బరాయలు, ఆంజనేయపురం వైఎస్ఆర్‌సిపి బూత్ కన్వీనర్, మాధవగిరిపల్లి దొర, తిరుపాలు, గురవయ్య పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - తిరుపతి : ఓ గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అలిపిరి సిఐ అబ్బన్న కథనం మేరకు నగరవనం పార్క్ లో సుమారు 50 నుండి 50 సంవత్సరాలు వయసుగల వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఆత్మహత్య లేదా ఎవరైనా చంపి ఉరి వేశారో దర్యాప్తులో తేలుతుందని తెలిపారు. ఈ మేరకు సంఘటన స్థలం చేరుకున్న సీఐ, ఎస్సై మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా మార్చురీకి తరలించినట్లు తెలిపారు. ఎవరికైనా ఎటువంటి సమాచారం తెలిసినాయడల అలిపిరి పోలీస్ స్టేషన్ నెంబర్ 08772289013, సీఐ 9440796752 నెంబర్లకు తెలపాలని కోరారు.

ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లాలో ప్రకాశంచిత్తూరు పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. పోలింగ్ ప్రశాంత నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి వివరించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుండి ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఎన్నికలు జరుగుతున్న అన్ని జిల్లాల కలెక్టర్లతో, ఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికలు నిర్వహిస్తున్న జిల్లాలలో పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ల వివరాలు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూము లకు తరలింపు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, రవాణా ఏర్పాట్లు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, వెబ్ కాస్టింగ్ వంటి వాటిపై సమీక్ష నిర్వహించగా స్థానిక కలెక్టరేట్ నుండి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. వెంకట రమణారెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి మరియు డి ఆర్ ఓ శ్రీనివాస రావు తో కలిసి హాజరయ్యారు .జిల్లా కలెక్టర్ వివరిస్తూ పోలింగ్ మెటీరియల్ , బ్యాలెట్ బాక్సులు సిద్ధంచేసి జిల్లాలో నాలుగు డివిజన్ కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు తిరుపతి -శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళా శాల, శ్రీకాళహస్తి - స్కిట్ ఇంజినీరింగ్ కళాశాల సూళ్లూరుపేట - ప్రభుత్వ జూనియర్ కళాశాల, గూడూరు - జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 1 న మొదటి శిక్షణ, నేడు 9 న రెండవ శిక్షణ పూర్తిచేసామని , ఈ నెల 12 న పోలింగ్ సామాగ్రి తరలింపు రోజు కూడా మరోమారు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎన్నికల పరిశీలకులు కలిసి ఈ నెల 7 న మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చి సందేహాలను నివృత్తి చేసినట్లు వివరించారు. గత ఎన్నికల మేరకు గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ వీడియో కవరేజ్ , అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు 86937 మందికి గానూ 99.19% , ఉపాద్యాయ ఓటర్లు 6130 ఓటర్లకు గానూ 98.54% శాతం ఓటరు స్లిప్స్ పంపిణీ జరిగిందని త్వరగా పూర్తి చేస్తామని వివరించారు. పోలింగ్ అనంతరం మధ్యంతర స్ట్రాంగ్ రూమ్ లుగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు వద్ద ఏర్పాటు, అనంతరం చిత్తూరు లో ఏర్పాటు చేసిన ప్రధాన స్ట్రాంగ్ రూమ్ లకు బాధ్యతాయుతమైన అధికారుల పర్యవేక్షణలో తరలించనున్నామని వివరించారు. బందోబస్తు ఏర్పాట్లు కూడా పూర్తయిందని వివరించారు.

ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయ స్థానం ఉందని, ఇక్కడ అణువణువునా స్త్రీ తత్వం ఇమిడి ఉందని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఐఎస్ ఇ ఆర్ ప్రొఫెసర్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి మాట్లాడుతూ మహిళకు దక్కుతున్న ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశంలో ప్రతిరోజు మహిళా దినోత్సవమేనని అన్నారు. మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యంతోనే భారతదేశానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తోందన్నారు. మహిళాశక్తిని జాగృతం చేయడానికే ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని చెప్పారు. స్త్రీ చైతన్య స్వరూపమని, మహిళ ద్వారా కుటుంబం, తద్వారా సమాజం చైతన్యవంతం అవుతాయన్నారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మరియు మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .ఆధునిక సమాజంలో స్త్రీలు సాధించలేనిది ఏదీ లేదని అన్ని రంగాలలో అన్ని వృత్తులలో పురుషులతో పాటు పోటీ పడుతూ తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటున్నారని వారు పట్టుదల నిబద్ధత విలువ కట్టలేము లేనిదని తెలిపారు. మహిళా సాధికారతతో ముందుకు సాగాలని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను వివక్ష లేకుండా విద్యా సంస్కృతి ,సాంప్రదాయాలతో సమానంగా పెంచాలని తెలిపారు. శ్రీ ప్రకృతితో సమానమని ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యతని తెలియజేశారు. సృష్టిలో ప్రతి ఒక్కరు సమానమైన అని మహిళల శక్తి సామర్థ్యాలు అనిర్వచనీయమైనదని కొనియాడారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపెద్దకు పోలేరమ్మ జాతర తాంబూలం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ జాతర మహోత్సవంలో భాగంగా గురువారం సాంప్రదాయ బద్ధంగా విన్నమాల పెద్దకాపు అరవభూమి శ్రీనివాసులురెడ్డికి ఆలయ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, దేవాదాయశాఖ ఈ.ఓ. పాయసం శాంతరావు, నల్లబోతుల రామారావుతో కలసి తాంబులాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాంతారావు శాంతారావు మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తారీఖున చాటింపు వేస్తామని తెలిపారు.మే 1వ తేది ఘతం, 2వ తేదీన అమ్మవారి గుడిపీతం, అదేరోజు రాత్రి అమ్మవారి నిలుపు, 3వ తేదీ జాతర, సాయంత్రం 6 గంటలకు అమ్మవారి సాగనంపు కార్యక్రమాలతో జాతర మహోత్సవం ముగుస్తుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో దేవత కిషోర్, ఆకుల కుబేరు మణి, బి ఎల్ శ్రీనివాసులు, శేషగిరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంధవల్లి భరత్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్, హరిబాబు, మంజుల, పూజారి గణపతి, విన్నమాల గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో అన్నదానం

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం జరిగినది. వైఎస్ఆర్సిపి నాయకుడు కంచన పుత్తూరు గ్రామ మాజీ సర్పంచి ఎస్సీ సెల్ మండల కార్యదర్శి జి గురవయ్య అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దివాకర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రతి నెల 9తేదీన గర్భవతులకు పరీక్షలు నిర్వహిస్తారు, గర్భవతుల ఎక్కువ సంఖ్య లోరావడం వలన నిర్వహించ సమయం అధికమవడంతో గర్భవతులు ఆకలితో ఇబ్బంది పడుతారని ముందస్తు ఆలోచనతో దాతల సహాయం కోరడమైనది. దీంతో వైఎస్ఆర్సిపి మండల స్థాయి నాయకుడు గర్భవతులకు అన్నదాన కార్యక్రమం చేపడతామని ముందుకు రావడంతో రెండు రోజుల నిమిత్తం సుమారు 200 మందికి గర్భవతులకు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పెరుగన్నం, చిక్కి, అరటిపండు, అందించారు, వైద్య పరీక్షలు ఆలస్యమైన గర్భవతుల పరీక్షలు చేసుకుని మరి నెమ్మదిగా వెళ్లారు, ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లు సుబ్రమణ్యం, పద్మ కుమారి,, నర్స్ రత్నమ్మ, మరియు సిబ్బంది చైతన్య, చెల్సియా, పాల్గొన్నారు

అంకురాలో లైఫ్‌సింగ్ విధానం విజయవంతం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి అంకురా హాస్పిటల్లో నలుగురు ప్రీమెచూర్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ బేబీలకు లైఫ్‌సింగ్ విదానాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు. ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు వంశీకృష్ణ తెలిపారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని అంకురా ఆసుపత్రి వద్ద గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన దంతలకు పెళ్లై 14. సంవత్సరాల తర్వాత పిల్లల కోసం తమను సంప్రదించారని, ఆ మహిళకు ఏడాది మే నెలలో ఎ గర్భం నిర్ధార్థ అయిందన్నారు. ఆమెకు హైపర్ టెన్షన్, ఆస్తమా వంటి ఇబ్బందులు ఉండడంతో విధిలేని పరిస్థితుల్లో 7 నెలలోనే సిజరియన్ చేసి కవల పిల్లలను వెలికి తీశామన్నారు. అదే రోజు మరో ఇద్దరు పిల్లలను 7 నెలలలోనే కాన్పు చేయాల్సి వచ్చిందని తెలిపారు. సాధారణంగా 9 నెలల పాటు శిశువు గర్భంలో ఉండటం వల్ల అన్ని సక్రమంగా ఎదుగుతాయన్నారు. కానీ నెలలు తక్కువగా పుట్టిన ఆ పిల్లలకు ఊపిరి తక్షులు పూర్తిస్థాయిలో ఏర్పడలేవన్నారు. ఉపిరితిత్తులు పనిచేయడానికి సిద్ధంగా లేనందువల్ల పిల్లలందరూ తీవ్రమైన శ్వాసకోశ బాధ సింద్రోమోతో జన్మించారని వెల్లడించారు. పిల్లలకు కూడా తీవ్రమైన ఇన్ఫెక్షన్లో బాధపడుతూ ఉష్ణోగ్రత అస్థిరతను కల్గి ఉన్నారన్నారు. ప్రీమెచూరిటీ కారణంగా శరీర ఉష్ణోగ్రతల్లో సముతులతను కొనసాగించలేకపోయారు. ఆ పిల్లలను ఎన్ఎస్ ఐసియులో ఉండే ఇంకుబేటర్ల ఉంటే, చికిత్స అందించామన్నారు. ఇన్ఫెక్షన్ చికిత్స కోసం నిపుణులైన వైద్యుల మార్గదర్శకత్వంలో యాంటీ బయాటిక్స్ కూడా ఇచ్చామన్నారు. శ్వాసకోశ అవసరాలకు సిపిఎపికూడా ఉపయోగించామనఅవరు. నిరంతరం వైద్యులు, వైద్య సిబ్బంది. అబ్జర్వేషన్ లో రెండు నెలలోనే పిల్లలకు ఆరోగ్యవంతంగా మారారన్నారు. సాధారణంగా ఇలాంటి వాటికి 3, 4 నెలలు సమయం పడుతుందని, అంకురాల్లో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలతోటి, అంకితభావం గల వైద్యులు, వైద్య సిబ్బందితో ఇది రెండు నెలల్లోనే సాధ్యమైందన్నారు. పిల్లలకు ప్రత్యేకంగా అత్యాధునిక వైద్యపరికరాలతో ఎన్ఐసియు ఉన్న ఏకైక ఆసుపత్రి తిరుపతిలో అంకారా మాత్రమేనని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు అంటరాను. సందర్శించి, వారి పిల్లల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో వైద్యులు, వైద్య సిబ్బంది పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో నిరుపేదలకి పలసరుకుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని స్థానిక డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు నిరుపేదలకు గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ చేయూత కార్యక్రమంతో నిరుపేదలకు ఫల సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ గూడూరు వెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ బండి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ పేదలకు అండగా అనేక కార్యక్రమాలు రోటరీ క్లబ్ తరపున ఇప్పటికే చేపట్టామన్నారు. ఇకముందు కూడా పేదల సౌకర్యార్థం సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. అదేవిధంగా నేడు అనంతరం 16 మంది నిరుపేదలకు ఫల సరకులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా శ్రీ కోదండ రామాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్, రొటేరియన్ తాళ్లూరు శ్రీనివాసులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ రోటరీ చేయూత కార్యక్రమం మూడేళ్లుగా ప్రతి నెల చేపడుతున్నామన్నారు. ఇకముందు కూడా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్స్ వాసు గౌడ్, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి, విజయమోహన్ రెడ్డి, బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫీవర్ వదిలేనా... జలుబు తగ్గేనా... దగ్గు ఆగేనా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలోని నారాయణవనం ఆర్ఎంపీ డాక్టర్లు హవా నడుస్తున్నాయి పల్లె ప్రాంతాల నుండి చుట్టుపక్కల ఎవరైనా అనారోగ్యంతో జ్వరం దగ్గు జలుబు కలిగి ఉండి వారు ఆర్ఎంపీ డాక్టర్ ఇదే తరుణంలో రోగుల వద్ద వేలరూపాయలు దోచేస్తున్నారు ఆర్ఎంపీ నిత్యం ఇలా వ్యవహరిస్తున్నారు జిల్లా వైద్య శాఖ అధికారులు నారాయణ వనం మండల పరిధిలో ఆర్ఎంపీ డాక్టర్ పై పర్యవేక్షించి క్షుణ్ణంగా తనిఖీల నిర్మించాలని రోగులు ఆవేదన వ్యక్తప రుస్తున్నారు ఆర్.ఎం.పి డాక్టర్లకు కొంతమందికి అను మతి లేదు డాక్టర్లకు ప్రభుత్వం అనుమతి లేకుండా ఎలాంటి సర్టిఫికెట్ లేక కొంత మంది అనుభవంతో జోరుగా క్లినిక్కు ఆసుపత్రి నడుపుతున్నారు పల్లె ప్రాం తాలు నుండి ప్రజలకు అనారోగ్య సమస్యలు పైన దగ్గు. జలుబు.జ్వరాలతో గ్రామాల్లో ఒకరో ఇద్దరికీ కలిగిఉంటే వారి వద్ద బాధపడుతు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ దగ్గు జలుబు జ్వరాలతో ఇబ్బంది పడుతున్న వైనం ఆర్.ఎం.పి డాక్టర్లు అయినా ప్రభుత్వ ఆసువత్రికి పంపాల్సిన పోయి ప్రైవేట్ హాస్పిటల్ కి రెఫర్ చేస్తున్నారు.జబ్బుల వల్ల ప్రజలు భయభ్రాంతులవుతున్నారు ప్రభుత్వ వైద్య అధికారులు మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యంపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

> ప్రజలను వదలని దగ్గు జలుబు జ్వరాలు
> ఆందోళనలో ప్రజలు
>
> ఆర్ఎంపీల డాక్టర్లు వద్దకు రోగులు
>
> ఎవరైనా వస్తే వేల రూపాయలు గుంజేస్తున్నారు
>
> అయినా తగ్గని జ్వరాలు
> - పసి పిల్లలసైతం పట్టి పిడిస్తున్న ఫీవర్

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

అన్ని రంగాల్లోనూ మహిళలకు అపార అవకాశాలు

మహిళా దినోత్సవ వేడుకల్లో ఎస్బిఐ మేనేజర్ జోసఫ్ కెనడి

విశాలాంధ్ర- సత్యవేడు: ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ మహిళలకు అపార అవకాశాలు ఉన్నట్టు సత్యవేడు స్టేట్ బ్యాంక్ మేనేజర్ జోసఫ్ కెనడి చెప్పారు.అంతర్జాతీయ మహిళ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం స్థానిక వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం స్వర్ణలత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా డిసిసి బ్యాంక్ మేనేజర్ తేజస్వి,ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ జోసఫ్ కెనడి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు.ఇందులో భాగంగానే స్వయం సహాయక సంఘాలకు విరివిగా బ్యాంకు లింకేజ్ రుణాలు మంజూరు చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. గతంలో లాగా కాకుండా ప్రస్తుతం రుణాలు మంజూరు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నట్టు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో ఎలాంటి సెక్యూరిటీ లేకుండా స్వయం సహాయక సంఘం సభ్యులకు అత్యధికంగా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. అయితే బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుంటున్న మహిళా సంఘాలు కేవలం వారి వ్యక్తిగత అవసరాలకు సొమ్ము వినియోగించకుండా చిన్నపాటి కుటీర పరిశ్రమలు నెలకొల్పి వాటిలో పెట్టుబడులు పెట్టాలన్నారు.తద్వారా స్వయంసహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడంతోపాటు సభ్యులకు కూడా ఉపాధి అవకాశాలు మెరుగవుతుందన్నారు.ప్రస్తుతం సుకన్య సమృద్ధి పథకాన్ని స్టేట్ బ్యాంకు కొత్తగా తీసుకొచ్చిందన్నారు.డిసిసి బ్యాంక్ మేనేజర్ తేజస్వి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలకు వనరులు అవకాశాలు పెరిగిందన్నారు. వివక్షతలేని లింగ సమానత్వ ప్రపంచం రావాల్సి ఉందన్నారు.తదనంతరం మహిళా దినోత్సవ వేడు కలు పురస్కరించుకొని ఏపీఎం స్వర్ణలత ఆధ్వర్యంలో కేకును కట్ చేసే సంబరాలు జరుపుకున్నారు .తదనంతరం స్టేట్ బ్యాంక్ మేనేజర్ జోసఫ్ కెనడి,డిసిసి బ్యాంక్ మేనేజర్ తేజస్వివైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం స్వర్ణలత, ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి తదితలకు మహిళా సంఘాలు సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వయం సహాయక సంఘ సభ్యులందరికీ వైయస్సార్ క్రాంతి పదం అధికారులు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంకు క్యాషియర్ హిమబిందు,ఎస్బిఐ క్షేత్ర సహాయకురాలు మహాలక్ష్మి,వైయస్సార్ క్రాంతి పదం కోఆర్డినేటర్ జీవ, అకౌంటెంట్ నందిని,పలువురు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. అంతర్జాతీయ మహిళ వారోత్సవాలు సందర్భంగా గురు వారం స్థానిక ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో మహిళా దినోత్సవ పరిష్కరించుకుని సత్యవేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 2015 నుంచి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన విశ్రాంతి అంగన్వాడి కార్యకర్తలు పలువురిని సన్మానించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి మాట్లాడుతూ కార్మిక ఉద్యమం నుంచి మహిళ దినోత్సవం పుట్టిందన్నారు. పురుషులతో సమానంగా వేతనం, ఎనిమిది గంటల పని వంటి పలు డిమాండ్లపై వంద సంవత్సరాల క్రితమే మహిళా శ్రామిక జీవులు పోరాటం చేశారన్నారు.దీని ఫలితంగానే ప్రపంచంలోనే పలు ప్రభుత్వాలు మహిళలకు పురుషులతో సమానంగా హక్కులను కల్పించినట్టు ఆమె గుర్తు చేశారు.అయితే ఆడపిల్లల పెంపకం విషయంలో తండ్రి కంటే తల్లులుదే అత్యధిక బాధ్యత ఉందన్నారు.ముఖ్యంగా ఆడపిల్లలకు రక్తహీనతకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు కూడా చేపట్టడం జరిగిందన్నారు.గతంలో లాగా కాకుండా ప్రస్తుతం మహిళలు ఆర్థిక,రాజకీయ,సాంస్కృతిక తదితర రంగాల్లో ముందంజలో ఉన్నట్టు ఆమె గుర్తు చేశారు.తదనంతరం అంగన్వాడి కేంద్రాల్లో సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ విరమణ చెందిన దాదాపు 20 మంది అంగన్వాడీ కార్యకర్తలకు ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి ఆధ్వర్యంలో మండల అంగన్వాడి నాయకులు పలువురు సాలువ కప్పి పూలమాలతో సత్కరించి మెమొంటోలను అందించారు.దీంతోపాటు ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి,సూపర్వైజర్లు శ్రీదేవి ,సంధ్య,జ్యోతి,యమున తదితరులను అంగన్వాడీ కార్యకర్తలు పలువురు సాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.తదనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల నాయకులు నిర్మల, ఝాన్సీ,భారతి, కాంతమ్మ,శాంతి,పలువురు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హంజా హుస్సేనికి మగ్ధూమ్ అభినందనలు

విశాలాంధ్ర - గూడూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి కష్టపడి పని చేసిన సయ్యద్ హంజా హుస్సేనీను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మూడు జిల్లాలకు(నెల్లూర్,కడప, తిరుపతి) మైనారిటీ జోనల్ ఇన్చార్జ్ గా నియమించిన సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మైనారిటీ విభాగం మగ్దూమ్, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ తో కలసి గురువారం నెల్లూరు లో కలసి అభినందనలు తెలపారు. ఈ సందర్భంగా మగ్దూమ్ మాట్లాడుతూ పార్టీ లో మొదటి నుంచి కష్టపడి పని చేసిన హంజా భాయ్ ఉమ్మడి నెల్లూరు జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షునిగా, రాష్ట్ర ప్రచార అధ్యయన కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించి పార్టీకి విధేయుడుగా ఉంటూ నెల్లూరు శాసన సభ్యులు, మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ కు ప్రధాన అనుచరుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన హంజా హుస్సేనీ ను మూడు జిల్లాల మైనారిటీ అబ్జర్వర్ గా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ అన్నకు, శాసన సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ లకు, మైనారిటీ విభాగం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ ఆసీఫ్ షాకిర్ బాబా, రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ మగ్దూమ్, అంజద్, బాబు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి మహిళ మృతి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో గూడూరు - తిరుపతి రైలు మార్గంలో గురువారం ఉదయం సుమారు 50 ఏళ్ల వయసు కలిగిన గాంధీనగర్ ప్రాంతానికి చెందిన వితంతువు రేవతి గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు ఆమె మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE:TIRUPATI
I.A.NO.213 OF 2O22
O.S.NO. 293 OF 2015

Smt B.Vijayakumari & others -Plaintiff
Vs
D.Prasanth Reddy & others -Defendants

NOTICE TO THE RESPONDENT NO. 10,33,37 AND 38

10.GajendraBabu S/O D.V. Kesavulu, Hindu, aged about 55 years, Door No. 19-9-29/5, Lakshmi Puram, Tiruchanoor road, Tirupati
33.Smt B.Nagamma W/o B.H. Subba Rao,Hindu, aged about 55 years, occupation not known, Residing at D.no.5- 157, Madava Nagar, Akkaram palli Road, Tirupati.
37. Smt. N.Krishnamma, W/o Late Eswaraiah, Hindu, aged about 74 years.
38. G.SivaPrasad,S/o Late Eswaraiah, Hindu, aged about 40 years Both 37and 38 are residing at D. no. 6-296, Venkateswara Colony, Mangalam, Tirupathi Dist.

Please take notice that the above I.A. posted to 21-03-2023 for appearance before the said court on that day either by yourselfs or counsel through at 10.30 AM or else will be prceeded in your absence.

SRI.I GURUSWAMY,B.COM, B.L
SRI A BHOOPATHI B.A, LL.B
SRI M.TEJA, B.COM, LL.B
ADVOCATES, TIRUPATHI.